# రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలి

మిర్చి రైతు విలవిల లాడుతుంటే టమాట సాగు చేస్తున్న రైతులకు తీరని కష్టాలు వచ్చి పడ్డాయని వైఎస్ షర్మిల అన్నారు. గిట్టుబాటు ధర, కనీసం పెట్టుబడి రాక, రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ధరలు పడిపోవటంతో రైతులు దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారని చెప్పారు. మార్కెట్‌లో కేజీ టమాట రూ.15లు పలుకుతుంటే .. రైతుకు కిలో రూ. 3 నుంచి రూ. 4లు కూడా దక్కడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎకరాకు రెండున్నర లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టిన చోట రూ. 50 వేలు కూడా ఆదాయం లేదంటే .. టమాటా రైతుకు ఎంత అన్యాయం జరుగుతుందో అర్థం అవుతుందని తెలిపారు. వెంటనే టమాటా రైతును ఆదుకోవాలని, టమాటా ధరలు పడిపోకుండా తగు చర్యలు తీసుకోవాలని వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు.

## ఏపీలో శాంతిభద్రతల సమస్య సృష్టించడానికి వైసీపీ కుట్ర

68వ జయంతి సందర్భంగా శ్రీకాకుళం జిల్లా టీడీపీ కార్యాలయంలో కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు, జిల్లా టీడీపీ నేతలు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రామ్మోహన్ నాయుడు మీడియాతో మాట్లాడారు. ఎర్రన్న ఆశయాలు కొనసాగిస్తామని అన్నారు. ఎర్రన్నాయుడు బడుగు బలహీన వర్గాల నాయకుడని రామ్మోహన్ నాయుడు కొనియాడారు. దివంగత ఎన్టీఆర్ ఆశయ సాధనకు ఎర్రన్న పనిచేశారని తెలిపారు. నిరంతరం పార్టీ అభివృద్ధికి కృషి చేశారని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు గుర్తుచేశారు. వైసీపీని ప్రజలు మర్చిపోయారు...కాబట్టే ఏదో ఒక హంగామా చేస్తున్నారని చెప్పారు. ప్రజా సమస్యలపై వైసీపీ పోరాటం చేయటం లేదని అన్నారు. జగన్‌కు ప్రతిపక్ష హోదా రాలేదని, జెడ్ ప్లస్ సెక్యూరిటీ ఇవ్వలేదని పోరాటం చేస్తున్నారని చెప్పారు. ఉపాధ్యాయులు, ఉద్యోగులను భయభ్రాంతులకు గురిచేశారని ధ్వజమెత్తారు. టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో రఘువర్మను గెలిపించాలని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు కోరారు. ప్రజలు కూటమి ప్రభుత్వ కార్యక్రమాలను స్వాగతిస్తున్నారని తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ల నేతృత్వంలో రాష్ట్రంలో అభివృద్ధి పెద్దఎత్తున జరుగుతుందని చెప్పుకొచ్చారు. మాజీ సీఎం , వైసీపీ అధినేత జగన్మోహన్‌రెడ్డికు ఎన్నికల కోడ్ తెలియదా అని ప్రశ్నించారు. ఏపీలో శాంతిభద్రతల సమస్య సృష్టించడానికి వైసీపీ కుట్ర పన్నిందని.. ఆ పార్టీ కుట్రలను సాగనివ్వమని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు హెచ్చరించారు.

# రేవంత్ రెడ్డిని బీజేపీ కాపాడుతోందన్న కేటీఆర్

స్కాం వరకు... కేంద్రం నిధులు పక్కదారి పట్టించినా కానీ బీజేపీ అతడ్ని కాపాడుతోందని ఆరోపించారు. సాక్ష్యాధారాలతో అనేక సార్లు కేంద్రానికి ఫిర్యాదు చేశామని, కేంద్రం మౌనంగానే ఉంటోందని కేటీఆర్ మండిపడ్డారు. కాళేశ్వరం ప్రమాదంపై ఆగమేఘాలపై స్పందించిన కేంద్రం... మొన్నటి సుంకిశాల, నిన్నటి ఎస్ఎల్బీసీ ప్రమాదంపై ఎందుకు స్పందించడంలేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ సీఎం రేవంత్ రెడ్డిని బీజేపీ కాపాడుతోందనేది మిలియన్ డాలర్ వ్యవహారంలా మారిందని అన్నారు. సరైన సమయంలో బీజేపీలో చేరతానని రేవంత్ హామీ ఇచ్చినందునే... కేంద్రం ఆయనను కాపాడుతోందనే అనుమానం కలుగుతోందని కేటీఆర్ పేర్కొన్నారు.

# పాకిస్తాన్ ను చుట్టేశారు... టీమిండియా

ఛాంపియన్స్ ట్రోఫీలో నేడు టీమిండియా-పాకిస్థాన్ సమరం జరుగుతోంది. దుబాయ్ ఇంటర్నేషనల్ స్టేడియం వేదికగా జరుగుతున్న ఈ పోరులో టాస్ గెలిచిన పాకిస్తాన్ బ్యాటింగ్ ఎంచుకుంది. అయితే, టీమిండియా బౌలర్ల ధాటికి పాక్ 49.4 ఓవర్లలో 241 పరుగుల స్కోరుకే ఆలౌట్ అయింది. పాక్ జట్టులో సాద్ షకీల్ 62 పరుగులతో టాప్ స్కోరర్ గా నిలిచాడు. కెప్టెన్ మహ్మద్ రిజ్వాన్ 46, స్టార్ ఆటగాడు బాబర్ అజామ్ 23, కుష్ దిల్ షా 38 పరుగులు చేశారు. ఓ దశలో పాక్ జట్టు 47 పరుగులకే 2 వికెట్లు కోల్పోయింది. ఓపెనర్ బాబర్ అజామ్ ను హార్దిక్ పాండ్యా ఓ చక్కని అవుట్ స్వింగర్ తో అవుట్ చేయగా... మరో ఓపెనర్ ఇమాముల్ హక్.... అక్షర్ పటేల్ విసిరిన అద్భుతమైన త్రో కారణంగా రనౌట్ అయ్యాడు. ఈ దశలో సాద్ షకీల్, కెప్టెన్ రిజ్వాన్ జోడీ క్రీజులో పాతుకుపోయింది. మూడో వికెట్ కు 104 పరుగుల భాగస్వామ్యం నమోదు చేసింది. వీరి ఊపు చూస్తే పాక్ భారీ స్కోరు సాధిస్తుందనిపించింది. అయితే, అక్షర్ పటేల్ బంతికి రిజ్వాన్ బౌల్డ్ అవడంతో ఈ పార్టనర్ షిప్ బ్రేకయింది. ఆ తర్వాత హార్దిక్ పాండ్యా మరోసారి విజృంభించి ఫామ్ లో ఉన్న సాద్ షకీల్ ను పెవిలియన్ కు పంపించాడు. 8 పరుగుల తేడాతో రిజ్వాన్, సాద్ అవుటయ్యాక పాక్ పతనం వేగంగా సాగింది. కుష్ దిల్ షా కొంచెం పోరాడడంతో పాక్ కు ఆ మాత్రం స్కోరైనా వచ్చింది. టీమిండియా చైనామన్ స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ సమయోచితంగా విజృంభించడంతో పాక్ వికెట్లు టపటపా రాలాయి. టీమిండియా బౌలర్లలో కుల్దీప్ యాదవ్ 3, హార్దిక్ పాండ్యా 2, హర్షిత్ రాణా 1, అక్షర్ పటేల్ 1, రవీంద్ర జడేజా 1 వికెట్ తీశారు.

# అసెంబ్లీకి జగన్.. టీడీపీ ఎంపీ షాకింగ్ కామెంట్స్

మీడియాతో మాట్లాడారు. ప్రజా సమస్యలపై జగన్ మాట్లాడాలి..ప్రభుత్వ దృష్టికి తీసుకుని వస్తే వాటిని పరిష్కరిస్తామని మాటిచ్చారు. ప్రతిపక్ష హోదా రావాలంటే కనీసం 18 మంది అసెంబ్లీ సభ్యులు ఉండాలని చెప్పారు. మొన్నటి ఎన్నికల్లో వైసీపీకి ప్రజలు కేవలం 11 స్థానాలు ఇచ్చి...ప్రతి పక్ష హోదా ఇవ్వలేదని ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు అన్నారు. ప్రజా సమస్యలపై పోరాడటానికి ప్రతిపక్ష హోదా అవసరం లేదని స్పష్టం చేశారు. గత ఐదేళ్లలో వైసీపీ చేయని అభివృద్ధిని...కూటమి ప్రభుత్వం వచ్చిన 9 నెలల్లోపే చేసి చూపించామని అన్నారు. నిబంధనలు ఉల్లంఘించి మిర్చి యార్డ్‌కు వెళ్లి... పైగా ఏపీ గవర్నర్‌కు ఫిర్యాదు చేశారని చెప్పుకొచ్చారు. చంద్రబాబును అన్యాయంగా జైల్లో పెట్టినా...తాము కక్ష సాధింపు చర్యలకు పాల్పడలేదని తెలిపారు. ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి పార్టీలు రఘువర్మకు మద్దతు ప్రకటించాయని గుర్తుచేశారు. ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ సమస్యలపై రఘువర్మ అలుపెరగని పోరాటం చేశారు..ఆయన విజయానికి అందరూ కృషి చేయాలని విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు కోరారు.

# ఫిబ్రవరి 24 నుంచి ఏపీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు

ఈ నేపథ్యంలో, అసెంబ్లీ సమావేశాల ఏర్పాట్లపై స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఈ సాయంత్రం అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, రాష్ట్ర సీఎస్ విజయానంద్, డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ, రేపు ఉదయం 9.30 గంటలకు ఎమ్మెల్యేలంతా అసెంబ్లీకి హాజరుకావాలని స్పష్టం చేశారు. ఈ బడ్జెట్ సమావేశాల్లో ఎమ్మెల్యేల పీఏలకు పాస్ లు ఉండవని తెలిపారు. ముఖ్యమంత్రిని కలిసేందుకు వచ్చే సందర్శకులను అసెంబ్లీ ప్రాంగణంలోకి అనుమతించబోరని వెల్లడించారు. అసెంబ్లీ భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని స్పీకర్ అయ్యన్నపాత్రుడు పోలీసులను ఆదేశించారు. కాగా, అసెంబ్లీ ప్రాంగణంలోని మీడియా పాయింట్ ను, కొత్తగా నిర్మిస్తున్న క్యాంటీన్ ను స్పీకర్ అయ్యన్న పాత్రుడు నేడు పరిశీలించారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధ్వజం

తన చేతగానితనంతో కేవలం ఒక్క ఏడాదిలోనే అన్ని రంగాలనూ సీఎం చావుదెబ్బ కొట్టాడని వ్యాఖ్యానించారు. శనివారం తెలంగాణ భవన్‌లో ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రి వి.శ్రీనివాస్‌గౌడ్, మాజీ ఎమ్మెల్యేలు చిరుమర్తి లింగయ్య, బీరం హర్షవర్ధన్‌రెడ్డి, డాక్టర్ మెతుకు ఆనంద్, పట్నం నరేందర్‌రెడ్డితో కలిసి కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. 'అధికారంలోకి వచ్చినప్పటి నుంచే కాంగ్రెస్ నేతలు రాష్ట్ర ఆర్థిక ప్రగతిపై ఒక ఎజెండా ప్రకారం అబద్ధాలు ప్రచారం చేస్తున్నారు. తల్లి లాంటి రాష్ట్రాన్ని కేన్సర్‌తో పోల్చిన దుర్మార్గుడు రేవంత్‌రెడ్డి. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి తెలుసుకోకుండా ఇష్టారీతిన వ్యాఖ్యలు చేస్తూ తెలంగాణ పరువు తీస్తున్నాడు. రేవంత్‌రెడ్డి అబద్ధాలను బట్టబయలు చేస్తూ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఇటీవల తెలంగాణ స్టేట్ స్టాటిస్టికల్ అబ్‌స్ట్రాక్ట్‌ను విడుదల చేశారు. సీఎం చెబుతున్న అబద్ధాలను తిప్పికొడుతూ సమగ్ర నివేదిక ద్వారా వాస్తవాలు బయట పెట్టారు. మాజీ సీఎం కేసీఆర్‌కు మంచిపేరు వస్తుందనే భయంతో వెబ్‌సైట్ నుంచి ఈ నివేదికను ప్రభుత్వం తొలగించింది'అని కేటీఆర్ ఆరోపించారు.

### ఆరు గ్యారంటీలు అమలు చేసిన చోటే కాంగ్రెస్ పోటీ చేయాలి



సీఎం రేవంత్ రంకెలు వేయడం మాని పాలనపై అసెంబ్లీలో చర్చ పెట్టాలని కేటీఆర్ హితవు పలికారు. ఆరు గ్యారంటీలు అమలు చేసిన చోటే కాంగ్రెస్ పోటీ చేసి కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేస్తామన్న చోటే సీఎం ఓట్లు అడగాలని సూచించారు. 'రాబోయే రోజుల్లో రేవంత్ ఆడబిడ్డల పుస్తెల తాడు కూడా ఎత్తుకుపోతాడు. కేంద్ర మంత్రి బండి సంజయ్ రక్షణలో రేవంత్ ఉన్నాడు. రేవంత్, బండి సంజయ్‌ను ఆర్ఎస్ బ్రదర్స్ అనుకుంటున్నారు. బిల్డర్ల నుంచి చదరపు అడుగుకు రూ.150 వసూలు చేస్తున్న రేవంత్ ప్రభుత్వం 'ఆర్ఆర్ టాక్స్'విధిస్తోందని గతంలో ప్రధాని ఆరోపించారు. రేవంత్ ప్రభుత్వాన్ని బీజేపీ ఎందుకు కాపాడుతోందో చెప్పాలి. బీజేపీలో చేరేందుకు రేవంత్ లోపాయికారీ ఒప్పందం కుదుర్చుకున్నారా? సుంకిశాల ప్రమాదంలో రేవంత్ ఎవరిని కాపాడుతున్నారో తెలుసు. కృష్ణా జలాల్లో తెలంగాణకు రావాల్సిన న్యాయమైన వాటా కోసం డిమాండ్ చేస్తే ఉద్యోగం పోతుందని సీఎం భయపడుతున్నాడు. కృష్ణా జలాల దోపిడీ జరుగుతున్నా రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న తీరును అసెంబ్లీ వేదికగా ఎండగడతాం. తెలంగాణను ఎవరు తక్కువ చేసి దూషించినా అదే స్థాయిలో సమాధానం ఇస్తాం'అని కేటీఆర్ స్పష్టం చేశారు.

# అసెంబ్లీకి జగన్ రెడ్డి.. అధికార పక్షం సంచలన వ్యాఖ్యలు

మొదటి పేజి తరువాయి

ఎన్నికల కోడ్ అమల్లో ఉండడంతో ఈ సారి వెంకటపాలెంలోని వ్యవస్థాపక అధ్యక్షుడు, మాజీ సీఎం ఎన్టీఆర్ విగ్రహనికి పార్టీ అధినేత, సీఎం చంద్రబాబుతోపాటు ఆ పార్టీ ఎమ్మెల్యేలంతా నివాళులు అర్పించే కార్యక్రమంపై తీవ్ర సంగ్దిగ్దత నెలకొంది. అయితే సోమవారం ఉదయం 9.45 గంటలకు సీఎం చంద్రబాబు అసెంబ్లీకి చేరుకోనున్నారు. ఉభయసభల నుద్దేశించి గవర్నర్‌కు గార్డ్ ఆఫ్ ఆనర్ అనంతరం సీఎం చంద్రబాబు ఆయనకు స్వయంగా స్వాగతం పలకనున్నారు. సీఎంతో పాటు శాసన మండలి చైర్మన్, అసెంబ్లీ స్పీకర్ సైతం గవర్నర్‌కు అసెంబ్లీ వద్ద స్వాగతం పలక నున్నారు. ఆ తర్వాత అసెంబ్లీలో ఉభయసభలనుద్దేశించి గవర్నర్ ఎస్ అబ్దుల్ నజీర్ సందేశం చదివి వినిపించనున్నారు. అనంతరం ఏపీ అసెంబ్లీ వాయిదా పడనుంది. ఈ అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా మార్చి 28వ తేదీన రాష్ట్ర బడ్జెట్‌ను ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ సభలో ప్రవేశపెట్టనున్నారు. అదే రోజు.. వ్యవసాయ బడ్జెట్‌ను ఆ శాఖ మంత్రి కె. అచ్చెన్నాయుడు ప్రవేశపెట్టనున్నారు. అందుకు తగిన ఏర్పాట్లు ఇప్పటికే పూర్తయ్యాయి. ఇక అసలు అయితే రాష్ట్ర బడ్జెట్‌ను మార్చి 4వ తేదీన సభలో ప్రవేశపెట్టాలంటూ గతంలో ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. కానీ ఫిబ్రవరి 28వ తేదీనే సభలో ప్రవేశపెట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. అయితే అసెంబ్లీకి వస్తున్న వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్.. అసెంబ్లీ సమావేశాలు అన్నింటికి హాజరువుతారా? లేకుంటే.. తొలి రోజు వచ్చి.. అటెండెన్స్ వేయించుకొని వెళ్లి పోతారా? అనేది సందేహమనే ఓ చర్చ సైతం సాగుతోంది. ఎందుకంటే.. ప్రతిపక్ష హోదా నాయకుడిగా తనకు



హోదా కేటాయిస్తానే అసెంబ్లీకి హాజరవుతానంటూ గతంలో ఏపీ అసెంబ్లీ స్పీకర్ సిహెచ్ అయ్యన్నపాత్రుడికి వైఎస్ జగన్ లేఖ రాశారు. సభలో సంఖ్య బలం లేకుంటే.. అలా ఇవ్వడం కుదరదని ఆయన స్పష్టం చేశారు. దీంతో తనకు ప్రతిపక్ష హోదా కేటాయించాలంటూ ఏపీ హైకోర్టును మాజీ సీఎం వైఎస్ జగన్ ఆశ్రయించారు. ఈ నేపథ్యంలో ఈ కేసులో విచారణలు కొనసాగుతోన్న సంగతి తెలిసిందే.

# కుటుంబ నియంత్రణతో లోక్‌సభ సీట్లు తగ్గే అవకాశం

మొదటి పేజి తరువాయి

పార్లమెంటరీ సీట్లు తగ్గే పరిస్థితి ఏర్పడిందన్నారు. తమిళనాడులో 39 పార్లమెంటరీ నియోజకవర్గాలుండగా, నియోజకవర్గాల పునర్విభన పేరుతో సీట్లు తగ్గడాన్ని రాష్ట్ర ప్రభుత్వం వ్యతిరేకిస్తోంది. 2026లో రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు జరగాల్సి ఉన్నాయి.

### మరింత మంది పిల్లల్ని కనండి

నియోజవర్గాల పునర్విభజన ప్రక్రియపై గత ఏడాది అక్టోబర్‌లో స్టాలిన్ మాట్లాడుతూ, ఎక్కువ మంది పిల్లల్ని కనాలను రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి చేశారు. "ఈరోజుల్లో 16 రకాల సంపద కలగాలని మనం ఎవర్నీ ఆశీర్వదించనక్కరలేదు. చిన్నకుటుంబంతో బతకమని అనందంగా జీవించమని మాత్రమే ఆశీర్వదిస్తున్నాం. అయితే పార్లమెంటరీ సీట్లు తగ్గే పరిస్థితి తలెత్తినప్పుడు మనకు చిన్న కుటుంబాలు ఎందుకని ఆలోచించాల్సిన అవసరం ఉంది" అని అన్నారు. 2023లోనూ డీలిమిటేషన్ ప్రక్రియను 'రాబోయే విపత్తు'గా స్టాలిన్ పేర్కొన్నారు. ఇందువల్ల పార్లమెంటలో తమ ప్రాతినిధ్య తగ్గుతుందనే భయం దక్షిణాది రాష్ట్రాల్లో ఉందని, ఆ భయాలను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తొలగించాలని కోరారు. జనాభా వృద్ధిని నియంత్రించాలనే కేంద్ర ప్రభుత్వ విధానాలను హుందాగా అనుసరిస్తున్న దక్షిణాది రాష్ట్రాలు డీలిమిటేషన్ కారణంగా శిక్షకు



గురికావడం అన్యాయమని అన్నారు. "జనాభా ఆధారంగా ఎంపీల సంఖ్య పెంచడం, దక్షిణాది రాష్ట్రాలకు రాజకీయ ప్రాతినిధ్యం తగ్గించడమనే రాజకీయ కుట్రను మనం ఓడించాలి. రాజకీయ చైతన్యం కలిగిన తమిళనాడు ఈ వైపరీత్యాన్ని మొగ్గలోనే తుంచివేయాలి. జనాభా ప్రాతిపదికగా డీలిమిటేషన్ ప్రక్రియతో ఎంపీల ప్రాతినిధ్యం తగ్గకుండా దక్షిణాది రాష్ట్రాలు, ముఖ్యంగా తమిళనాడుకు ప్రధాని భరోసా ఇవ్వాలి" అని స్టాలిన్ డిమాండ్ చేశారు.

# చవకగా కేన్సర్ మందులు, దేశవ్యాప్తంగా డేకేర్ సెంటర్లు

మొదటి పేజి తరువాయి

చతర్పూర్: కేన్సర్ మందులను చవకగా అందుబాటులో తేవడంతో పాటు దేశంలోని అన్ని జిల్లాల్లోనూ కేన్సర్ డేకేర్ సెంటర్లు తెరవాలని కేంద్ర నిర్ణయించిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చెప్పారు. మధ్యప్రదేశ్‌లోని చతర్పూర్‌లో బాగేశ్వర్ థామ్ మెడికల్ అండ్ సైన్స్ రీసెర్ట్ ఇన్స్టిరీట్‌కు ప్రధాని ఆదివారంనాడు శంకస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, కేన్సర్‌తో పోరాడేందుకు ఈ ఏడాది బడ్జెట్‌లో పలు ప్రకటనలు చేశామని గుర్తుచేశారు. కేన్సర్ మందులు చవకగా దొరికేలా చూసేందుకు, మూడేళ్లలో దేశంలోని అన్ని జిల్లాల్లోనే కేన్సర్ డేకేర్ సెంటర్లు తెరిచేందుకు నిర్ణయం తీసుకున్నామని చెప్పారు.

మహాకుంభ్‌పై ప్రశంసలు

ప్రధాని తన ప్రసంగంలో మహాకుంభ్‌ను విజయవంతం చేసేందుకు పారిశుధ్య కార్మికులు, పోలీసులు సిబ్బంది అవిశ్రాంతంగా కృషి చేశారని ప్రశంసించారు. ఐక్యతకు నిదర్శనంగా నిలిచిన 'గ్రేట్‌కుంభ్' ఇదని అన్నారు. వేలాదిమంది వైద్యులు, వలంటీర్లు అకింతభావంతో, కేవల సేవాభావంతో పనిచేశారని అన్నారు. దేశంలోని మత, సాంస్కృతిక సంప్రదాయాలను విమర్శిస్తున్న వారిపై ప్రధాని నిశిత విమర్శలు గుప్పించారు. కొందరు నేతలు మతాన్ని పరిహసిస్తూ, ప్రజలను విడగొడుతూ, తరచు దేశాన్ని, విశ్వాసాలను బలహీనపరిచే విదేశీ శక్తులకు మద్దతు పలుకుతున్నారని అన్నారు. శతాబ్దాలుగా హిందూయిజాన్ని



వ్యతిరేకించే వారు మన నమ్మకాలు, ఆలయాలు, సంస్కృతి, సంప్రదాయాలపై దాడులు చేస్తూనే ఉన్నారని అన్నారు. ప్రగతిశీలక మతాన్ని, ఐక్యతను దెబ్బతీయడమే వారి లక్ష్యంగా ఉందన్నారు. ఈ క్రమంలో దేశంలో ఐక్యతా మంత్రాన్ని జాగృతం చేసేందుకు ధీరేంద్ర శాస్త్రి విశేష కృషి చేశారని, ఆయన చొరవతో ఇప్పుడు కేన్సర్ ఇన్స్టిరీట్ నిర్మాణం జరుగుతోందని చెప్పారు.

ఒక వార్డుకు ప్రధాని తల్లి పేరు

భాగేశ్వర్ థామ్ మెడికల్ అండ్ సైన్స్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌లోని ఒక వార్డుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మాతృమూర్తి హీరాబెన్ మోదీ పేరు పెట్టనున్నట్టు ధీరేంద్ర శాస్త్రి ప్రకటించారు. రూ.200 కోట్ల అంచనా వ్యయంతో రెండు, మూడేళ్లలో ఆసుపత్రి నిర్మాణం పూర్తవుతుందని చెప్పారు. నిస్సహాయులు, ఆర్థికంగా బలహీన వర్గాలకు చెందిన కేన్సర్ పేషెంట్లకు ఉచితంగా ఇక్కడ వైద్య సేవలను అందిస్తామని తెలిపారు.

# సమగ్ర సర్వేపై కేసీఆర్, కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌లకు సీఎం సవాల్

మొదటి పేజి తరువాయి

ప్రభుత్వం చిత్తశుద్ధితో సర్వే చేపట్టిందని, ప్రత్యేకంగా మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేసి, చట్టపరంగా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రణాళిక శాఖకు అప్పగించి పకడ్బందీగా నిర్వహించినట్లు వివరించారు. దేశంలోని ఏ రాష్ట్ర ప్రభుత్వం కూడా ఇలాంటి సాహసం చేయలేదని, సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేపై కొందరు అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. వ్యవస్థను కుప్పకూల్చే కుట్రలో భాగంగా తప్పుడు ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. శనివారం ప్రజాభవన్‌లో బీసీ నేతలతో సీఎం రేవంత్‌రెడ్డి సమావేశం నిర్వహించారు. సర్వే చేపట్టిన విధానం, ఫలితాలు, బీసీల జనాభాకు సంబంధించిన అంశాలను ఆయన వివరించారు. ఈ సమావేశంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్‌తోపాటు పలువురు బీసీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు. సమగ్ర సర్వే, బీసీ జనాభా, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు.

కేసీఆర్ ఎన్నికల కోసం వాడుకున్నారు

'రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే కులగణన చేస్తామని రాహుల్‌గాంధీ హామీ ఇచ్చారు. ఆయన ఇచ్చిన మాటకు కట్టుబడి సర్వే చేపట్టాం. అన్ని రంగాల్లో బీసీలకు సామాజిక న్యాయం జరగాలంటే కులగణన చేయాల్సిందే. కేసీఆర్ చేసిన సకలజనుల సర్వే తప్పుల తడకగా ఉన్నందునే ఆ లెక్కలను బయటపెట్టలేదుం. వాటిని ఆయన ఎన్నికల కోసం వాడుకున్నారు.. ప్రజల కోసం వాడలేదు. ప్రజా ప్రభుత్వం చిత్తశుద్ధితో సర్వే ప్రక్రియ చేపట్టింది. ఇంటింటికి ఎన్యుమరేటర్లు వెళ్లి సమాచారం సేకరించారు.



ఆ సమాచారాన్ని తప్పులు దొర్లకుండా ఎన్యుమరేటర్ సమక్షంలో కంప్యూటరీకరించారు. తప్పులు జరిగాయని మాట్లాడుతున్న వారు ఎక్కడ తప్పు జరిగిందో నిరూపించాలి. అర్థంలేని ఆరోపణలు పట్టించుకోవాల్సిన పనిలేదు. కేసీఆర్ చేసిన సర్వే ప్రకారం బీసీలు 51 శాతం ఉంటే.. సమగ్ర ఇంటింటి సర్వే ప్రకారం బీసీ జనాభా 56.33 శాతం ఉంది. బీసీల లెక్క తగ్గిందా? పెరిగిందా? అనే విషయాన్ని బీసీలు గమనించాలి' అని రేవంత్‌రెడ్డి చెప్పారు.

ఒకట్రెండు ఆధిపత్యవర్గాల కోసం...

జనగణనలో కులగణన చేపట్టాలనే డిమాండ్ ఎప్పట్నుంచో ఉందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. 'స్వతంత్ర భారత దేశంలో ఇప్పటివరకు కులగణన చేపట్టలేదు. ఒక్కసారి బీసీల లెక్క తెలిస్తే వాటా అడుగుతారనే ఆందోళనతో కొందరు కుట్ర చేస్తున్నారు. ప్రధానంగా బీజేపీలోని ఒకట్రెండు ఆధిపత్యకులాల కుట్రల వల్లే ఈ ప్రక్రియ జరగడంలేదు. ఎంతోకాలంగా ఉన్న డిమాండ్‌ను మనం విజయవంతంగా ముందుకు తీసుకెళ్తున్నాం. దేశంలో కులగణన చేపట్టడం ఇష్టంలేకనే బీజేపీ కులగణనపై తప్పుడు ప్రచారం చేస్తోంది. బీజేపీకి నేను విసిరే సవాల్ ఒక్కటే. జనగణనలో కులగణన చేర్చాలి. అప్పుడే ఎవరి లెక్క ఏంటో తేలుతుంది. జనగణనలో కులగణన చేర్చాలని ఈ సమావేశం వేదికగా తీర్మానం చేస్తున్నాం. సామాజిక వర్గాల వారీగా సమావేశాలు 10లోగా తీర్మానాలు చేయండి.


తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
తెలుగు దినపత్రిక
సోమవారం 24 - 02 - 2025

# ఏ ఒక్క హామీని నెరవేర్చని కాంగ్రెస్ ప్రభుత్వం

## నర్సంపేట ఎక్స్ ఎమ్మెల్యే పెద్ది


**నర్సంపేట డివిజన్ తెలంగాణ సేన :** గతం లో ఏ ప్రభుత్వం ఎదురుకోలేని ప్రజా వ్యతిరేకత ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఎదుర్కుంటుంది.అమలు కానీ హామీల అములు చేయలేక రేవంత్ ప్రభుత్వం ఇచ్చి రైతులను మోసం చేసింది.రైతు భరోసా లేదు, ఋణ మాఫీ లేదు,రైతు బంధు ఇవ్వకుండా రైతుల నోట్లో మట్టి కొట్టింది. మీ సొంత సొంత కంపెనీ కి త్వరగా బిల్లు వస్తాయి కానీ రైతులకు మాత్రం బోనస్ రాదు ఇదెక్కడి నాయ్యం ఎంఎల్ఏ సమాధానం చెప్పాలి.పథకాల అమలు చేయడానికి ఎన్నికల కోడ్ వచ్చింది అని చెప్పే కల్లబొల్లి మాటలు నమ్మే పరిస్థితిలో ప్రజలు,రైతులు లేరు.ఇది మీ ఎలక్షన్ కోసం మీరు చేసిన మాయాజాలం అని త్వరలో జరిగే స్థానిక ఎన్నికలలో ప్రజల నుండి తిరుగుబాటు వస్తుంది.ఇప్పటికైనా మీరు ఇచ్చిన 4 హామీలు అమలు చేసి ఎన్నికలకు వెళ్ళాలి లేకుంటే గ్రామాలలో తిరుగనివ్వం గతంలో ఎన్నో నిరసనలు చూశాం కానీ ఇంత తీవ్రమినటువంటి నిరసన ఏక కాలంలో 179 గ్రామ పంచాయతీ లలో రైతులు రోడ్డుకు వచ్చి ప్లకార్డులతో నిరసన తెలిపి ప్రభుత్వ దృష్టికి తీసుకు రావడం జరిగింది.లి శాంతియుత వాతావరణం లో ఎవరికి ఇబ్బంది లేకుండా రైతులు రైతు కూలీలు వ్యవసాయ పనులకు వెళ్లేటువంటి కూలీల సమయాన్ని ఇట్టి నిరసన కార్యక్రమంలో భాగస్వాములైనారు ఈ కార్యక్రమం చాలా గొప్ప స్పూర్తినిచ్చినటువంటి కార్యక్రమం భవిష్యత్తులో మరిన్ని నిరసన కార్యక్రమాలు ఉంటాయి నర్సంపేట నియోజకవర్గంలో నర్సంపేటలో మహిళా నిరసన కార్యక్రమం పెద్ద ఎత్తున పెన్షనర్ల నిరసన కార్యక్రమం ఉంటది.కాంగ్రెస్ పార్టీ మాటలు ఎలా ఉన్నాయి అంటే ఎన్నికల ముందు గ్రామ సభలు. అని చెప్పి ప్రజలను మభ్యపెట్టినారు.ఇవాళ నేను అడుగుతున్న పనులకు బ్రేక్ ఎన్నికల కోడ్ వచ్చింది అన్నారు కద, ఎన్నికలు పెట్టే అధికారం మీ చేతులలోని ఉంది కదా . ఎన్నికలు వస్తాయి అన్న విషయం మీకే తెలుసు కదా అన్ని పథకాలు ప్రారంభం అయినాయి అని చెప్పి నారు కదా రైతు భరోసా డబ్బులు కొనసాగుతుందని చెప్పినారు.ఇవాళ రేవంత్ రెడ్డి బ్యాక్ ఎండ్ ఆఫీస్ చేస్తున్నా కుట్రల ఫలితమే ఎన్నికల కోడ్ డ్రామా స్థానిక సంస్థల జడ్పిటిసి ల ఎంపీటీసీల సర్పంచ్ ల మున్సిపాలిటీ ఎన్నికల వరకే కాంగ్రెస్ పార్టీ వాయిదా పెడుతది ఆ తరువాత కనుమరుగైపోతారు ఒక్క కాంగ్రెస్ నాయకుడు కూడా కంటికి కనిపించడు ఎన్నికల కోసమే ఈ గ్రామ సభల డ్రామా అది ఫెయిల్ అయ్యింది.ఎన్నికల కోసమే పథకాల ప్రారంభం అది ఫెయిల్ అయిపోయింది.ప్రజల యొక్క తిరుగుబాటు కాంగ్రెస్ పార్టీకి స్థానిక సంస్థలు ఎప్పుడూ వచ్చిన తిరుగుబాటు తప్పదు.గ్రామ పులిమేరల దగ్గర్నే కంప అడ్డం పెట్టే రోజులు మళ్ళీ వచ్చినాయి.ఈ వ్యవసాయ రైతుల యొక్క 4 పథకాలు పూర్తిగా అమలు చేయకుండా మన నియోజకవర్గానికి 158 కోట్ల రూపాయిల రైతు భరోసా బాకీ ఉన్నాడు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి,పైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇవాళ నియోజకవర్గంలో దాదాపుగా 16 వేల మంది పైగా కూలీలు 12000 వేల రూపాయల పథకానికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కు అర్హులుగా ఉన్నారు.అనేక అడ్డుంకులు సృష్టించి కాంగ్రెస్ పార్టీ వందల సంఖ్య కు దించింది వారికి వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తున్నాను.అదేవిధంగా మిగిలిపోయిన రుణమాఫీ వెంటనే అమలు చేయాలి వ్యవసాయ యాంత్రీకరణ పథకం మన నర్సంపేట రైతులకి రావాలి.రుణమాఫీ గురించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడడం లేదు మీరు అయిపోయింది చెప్తుంటే మీ ప్రభుత్వ ఎలా ఉందో విధానం కనబడుతుంది.మన నర్సంపేట నియోజకవర్గానికి వ్యవసాయ యాంత్రికరణ పథకం కింద డబ్బులు తెస్తే 15 కోట్లు ఖర్చు పెట్టినం రైతులకు 50 శాతం సబ్సిడీ మీద వ్యవసాయ పనిముట్లను అందించడం జరిగింది.మిగిలిన 60 కోట్ల రూపాయలు ఈ అసమర్థ ప్రభుత్వం నియోజకవర్గంలో ఖర్చుపెట్టలేదు.డీడీలు కట్టిన రైతులను బెదిరించి వ్యవసాయ శాఖ వారు వాళ్లు కట్టిన డీడీలు వాపస్ చేశారు.60 కోట్ల రూపాయలు తెలంగాణ వ్యవసాయ శాఖ కమిషనర్ రాష్ట్ర వ్యాప్తంగా విస్తరింప చేసి నర్సంపేట నియోజకవర్గం పరిమితమైనటువంటి పైలెట్ ప్రాజెక్టు ను నర్సంపేట నియోజకవర్గకి పరిమితమైనటువంటి పైలెట్ ప్రాజెక్టును రాష్ట్రవ్యాప్తంగా వినియోగం అయ్యేటట్టు అపరిమితం చేసి మళ్ళీ టెండర్లను పిలిచినారు కాంగ్రెస్ పార్టీకి సిగ్గు అనిపిస్తే లేదా ఇవాళ ఈ పథకాలని అమలు చేయకుండా ఎన్నికల గనక కాంగ్రెస్ పార్టీ పోతే ప్రజల తిరుగుబాటు తప్పదని హెచ్చరిస్తున్నాము.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాజీ రైతు సమన్వయ సమితి డైరెక్టర్ రాయిడి రవీందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు నాగెల్లి వెంకటనారాయణ, మాజీ ఎంపీపీ నల్ల మనోహర్ రెడ్డి, నర్సంపేట రూరల్ అధ్యక్షుడు నామాల సత్యనారాయణ, క్లస్టర్ బాధ్యులు బండి రమేష్, జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు, పట్టణ కార్యదర్శి వెన్నముద్దల శ్రీధర్ రెడ్డి, ప్రచార కార్యదర్శి మండల శ్రీనివాస్, ఉపాధ్యక్షులు పెండ్యాల యాదగిరి, రావుల సతీష్, మాజీ కౌన్సిలర్లు దేవోజు సదానందం, యువజన సంఘం పట్టణ కార్యదర్శి నాయిని వేణు చందు, నాయకులు చుక్క అనిల్ మంద ప్రసాద్, దొమ్మటి సంతోష్ విద్యార్థి విభాగం పట్టణ అధ్యక్షుడు దేవోజు హేమంత్ పట్టణ నాయకులు నల్ల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఏసూరి సావిత్రి, మహేష్ దంపతులకు సన్మానం



**సనత్ నగర్, తెలంగాణ సేన న్యూస్, ఫిబ్రవరి 23 :** బిఆర్ఎస్ పార్టీ నాయకుడు ఏసూరి మహేష్, పద్మారావు నగర్ మాజీ కార్పొరేటర్ ఏసూరి సావిత్రిల ఆధ్వర్యంలో భోలక్ పూర్ లోని వారి నివాసం వద్ద ఆదివారం ఎల్లమ్మ పూజ నిర్వహించారు. అనంతరం మహేశ్వర రావు, సావిత్రి దంపతుల 42 వివాహ వార్షికోత్సవ వేడుకల సందర్భంగా పలువురు అభిమానులు, బిఆర్ఎస్ నాయకులు వారిని సన్మానించి, అభినందనలు తెలిపారు. డివిజన్ బిఆర్ ఎస్ అధ్యక్షుడు వెంకటేష్ రాజు, కార్యదర్శి మహేందర్, నాయకులు పుష్పంత్ రెడ్డి మామిడి బాల్ రెడ్డి, చక్రధర్ యాదవ్, జి.కే.రావు, శ్రీకాంత్ రెడ్డి, జనార్ధన్, కామ్ రాజ్, హోమ్ రాజ్, అనంతరావు, సదానంద, వెంకటరమణ, అరుణ్ గౌడ్, దేశపాక శీను, కుమార్ యాదవ్, భీమ్ రాజ్, డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్ కు ఘన సన్మానం



**తెలంగాణ సేన :** భారతీయ జనతా పార్టీ సిద్దిపేట జిల్లా నూతన అధ్యక్షులు గా ఇటీవల ఎన్నికైన బైరి శంకర్ ముదిరాజ్ ను మంగళవారం సిద్దిపేట జిల్లా కేంద్రంలో జగదేవపూర్ మండల బిజెపి నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో ఓబిసి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి గర్నెపల్లి కృష్ణమూర్తి, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం శ్రీధర్, బిజెపి జగదేవపూర్ మండల ఉపాధ్యక్షులు కొంతం సుధాకర్, మండల కార్యదర్శి కొట్టాల మల్లేశం, కొమురోజు హరికృష్ణ చారి, బీజేవైఎం జగదేవపూర్ మండలం అధ్యక్షులు నర్ర రాజ్ కుమార్, బీజేవైఎం ప్రధాన కార్యదర్శి పోచమైన సురేష్, ఉపాధ్యక్షులు పనకంటి కర్ణాకర్ రెడ్డి, రెడ్డిగారి చంద్రశేఖర్ రెడ్డి, లింగాల కిషన్, బూత్ అధ్యక్షులు ముచ్చపతి సురేందర్, నర్ర బాలయ్య, తదితరులు పాల్గొన్నారు.

## అనాథలు, నిరాశ్రయుల కోసం నిర్విరామంగా 271వ అన్నదాన కార్యక్రమం



**హైదరాబాద్ , తెలంగాణ సేన :** ఆకలితో అలమటిస్తూ అనాథలు, నిరాశ్రయులు ఎందరో రాష్ట్ర రాజధాని మహానగరం భాగ్యనగరం రోడ్ల పక్కన ఫుట్ పాత్ల మీద జీవనం సాగిస్తున్నారు. వాహనంలో సంచరిస్తూ ఆకలితో అలమటిస్తున్న నిరాశ్రయులు, అనాథలు, అభాగ్యులను గుర్తించి వారికీ ఆహారం అందించాము. క్రమం తప్పకుండా నిర్విరామంగా కొనసాగిస్తున్న అన్నదాన కార్యక్రమాలు 271వ అన్నదాన కార్యక్రమానికి చేరుకుంది. ఆనాథలు, నిరాశ్రయులను గుర్తించి వారికి ఆశ్రయం కలిపించి, ఆహారం, వైద్యం, బట్టలు అందించింది వారి జీవితం వాళ్ళు బ్రతికేలా ప్రభుత్వం ప్రత్యేక శాఖను ఏర్పాటు చేసి చిన్నతరహా కుటీరపరిశ్రమలు నెలకొల్పి స్వయం ఉపాధి కల్పించేలా చర్యలు తీసుకోవాలని స్కై ఫౌండేషన్ తరపున కోరుతున్నాము. ఈ అన్నదాన కార్యక్రమములో ప్రెసిడెంట్ డాక్టర్. వై.సంజీవ కుమార్, వైస్ ప్రెసిడెంట్ ఓ.పావని. సేవాసభ్యులు నేహా అన్సారీ, ఇర్ఫాన్, ఆంజనేయులు మొదలగు వాళ్ళు పాల్గొన్నారు.

## జాతీయతే దేశానికి శ్రీరామరక్ష





**తెలంగాణ సేన :** జాతీయతే దేశానికి శ్రీరామరక్ష అని రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్తు తెలంగాణ రాష్ట్ర శాఖ సహాధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్ అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో రెడ్డీస్ ఫంక్షన్ హాలు లో జొన్న దుబ్బయ్య శైలజ స్కూలు అసిస్టెంట్ సోషల్ జాబితా పూర్ ల షష్టి పూర్తి, ఉద్యోగ విరమణ మహోత్సవ కార్యక్రమం సందర్భంగా ఆదర్శ దంపతులకు ఆర్.యు.పి.పి.టి సంఘం పక్షాన శుభాకాంక్షలు తెలియజేస్తూ శాలువాతో ఘనంగా సత్కరించి భగవద్గీత ప్రదానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగ జీవితం లో వారు చేసిన సేవలు ఎనలేనివని, శేష జీవితం జాతీయ భావాలు కలిగిన ఉత్తమ దేశభక్తులను తయారు చేయడానికి వినియోగించాలని కోరారు. ఈ సృష్టి లో దేశసేవ కు మించిన సేవ మరొకటి లేదని, కర్మ భూమి పుణ్య భూమి, ధర్మ భూమి, వేద భూమి రత్న గర్భ అన్నపూర్ణ అయిన ఈ పవిత్ర మన భారత భూమిలో జన్మించడమే మహద్భాగ్యం అని, మన మాతృదేశం మనకు ఏమిచ్చుందనకుండా బతుకిచ్చి మెతుకిచ్చి మన ఆకాంక్షలకు ఆధారం చూపిన ఈ కర్మ భూమిని సంరక్షించుకోవడం అందరి బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్.యు.పి.పి.టి జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి చంద సత్యనారాయణ, జిల్లా బాధ్యులు మ్యాకల శంకరయ్య, డిటిఎఫ్ జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎన్నం రాంరెడ్డి, నరేందర్ రెడ్డి, జిల్లా బాధ్యులు మొగిలి గంగారాజం తదితరులు పాల్గొన్నారు.

# ఈటల చూపు.. హుజురాబాద్ వైపే

హుజురాబాద్ నియోజకవర్గం లో పర్యటనలు ప్రారంభించిన ఈటల
అడుగడుగునా నీరాజనాలు, అన్నా మీరే కావాలంటున్న జనాలు
పార్టీలకతీతంగా ఈటలనే కోరుకుంటున్న నాయకులు
పాడవుతున్న హుజురాబాద్ ను చక్కదిద్దుతా.. అంటూ ఈటల నోట మాట



**తెలంగాణ సేన :** 2023 డిసెంబర్ లో జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో తనను ఓడించినప్పటికీ హుజురాబాద్ ప్రజలపై ప్రేమ అనురాగాలను ఏమాత్రం తగ్గించుకోలేదు ఈటల రాజేందర్.కేవలం 12 నెలలలోనే హుజురాబాద్ నియోజకవర్గం అంతా నాశనం అవుతుందని బాధపడుతూ ఇక్కడి ప్రజలను కాపాడుకుంటానంటూ, హుజురాబాద్ ను మళ్లీ తీర్చి దిద్దుతానంటూ ఆయన నోట మళ్లీ మాటలు వినిపించాయి. గత రెండు రోజుల క్రితం కమలాపూర్ మండలంలో పర్యటించిన ఈటెల రాజేందర్ కు ఇక్కడి ప్రజలు అడుగడుగునా నీరాజనాలు పలికారు.అయ్యా.. అన్నా.. నీవే కావాలంటూ వృద్ధులు మహిళలు పెద్ద సంఖ్యలో ఆయనకు మద్దతు పలికారు. పూల వర్షం కురిపిస్తూ శాలువాలతో ఘనంగా సన్మానించారు. నీవు లేని లోటు క్షణక్షణం గుర్తుకొస్తుంది అంటూ కన్నీటి పర్యంతమయ్యారు. ఎంతో మందిని ఎన్నో రకాలుగా ఆదుకుని కడుపులో పెట్టుకొని సాదుకున్న నిన్ను వదులుకున్నందుకు కేవలం ఏడాదిలోనే పాశ్చాత్తాపం అనుభవించామంటూ బాహాటంగానే పలువురు ఈటల ముందు తమ మనోవేదనను వెలుబుచ్చారు. చత్రపతి శివాజీ విగ్రహాలను ఆవిష్కరించేందుకు కమలాపూర్ మండలాన్ని సందర్శించిన ఈటెల రాజేందర్ రాకతో అనేకమంది కళ్ళల్లో సంతోషం విరిసిల్లింది.



ఇకనుండి హుజురాబాద్ నియోజకవర్గం లో ఈటల రాజేందర్ పర్యటనలు ఉంటాయని బిజెపి క్యాడర్ బాహాటంగానే తెలపడంతో ప్రజల్లో ఉత్సాహం కనిపించింది. తనకు హుజురాబాద్ ప్రజలు అంటేనే ఎంతో ప్రేమ అనురాగాలు ఉంటాయని, శామీర్ పేట్ నుండి రెండు గంటలు కారులో ప్రయాణించి హుజురాబాద్ ప్రజలను చూసిన తర్వాతనే తన మనసు ప్రశాంతం అవుతుందని స్వయంగా ఈటల రాజేందర్ పలు సందర్భాల్లో అన్న మాటలు ఆయన పర్యటనలకు బలాన్ని ఇస్తున్నాయి.ఈటల రెండు చోట్ల పోటీ చేయడం వలన హుజరాబాద్ ప్రజలకు దూరం అవుతాడని అపనమ్మకాన్ని ప్రచారం చేసి, ఆనాడు బిఆర్ఎస్ పార్టీ నాయకులు హుజరాబాద్ ప్రజలను తప్పుదోవ పట్టించి ఈటల ఓటమికి కారకులయ్యారని, గజ్వేల్ లో ఈటెల గెలుస్తున్నాడని ప్రచారం చేయడం వలన హుజురాబాద్ ప్రజలు డైలమా లో పడి ఇక్కడ గెలిస్తే రాజీనామా చేసి గజ్వేల్ లోనే ఉంటాడని గుడ్డిగా నమ్మి ఆనాడు హుజురాబాద్ ప్రజలు మోసపోయిన విషయం అందరికీ తెలిసిందే. ఈటల రాజేందర్ ఓటమికి గురైన క్షణం నుండి హుజురాబాద్ నియోజకవర్గంలో పెద్ద సంఖ్యలో ప్రజలు మనో వేదనకు గురవుతూ అనేక మంది అభిమానులు ఇప్పటికీ తేరుకోలేకపోతున్నారు. ఎన్నో రకాలుగా ఆదుకున్న దేవుడు లాంటి బిడ్డలను దూరం చేసుకున్నాం అంటూ బాహాటంగానే తమ అభిప్రాయాలను తెలియజేస్తున్నా రు. మళ్లీ ఈటెల రాజేందర్ రావాలంటూ గంటా పదంగా తమ అభిప్రాయాన్ని వెలిబుచ్చు తున్నారు. రాజకీయ పార్టీలకతీతంగా అన్ని పార్టీల నుండి ఈటల రాజేందర్ కు మద్దతు పలికేందుకు అనేకమంది నాయకులు, కార్యకర్తలు తెర వెనుక సిద్ధంగా ఉన్నట్లు కూడా ఇక్కడ స్పష్టమవుతుంది. నాయకుడంటే ఈటలనే.. ఆయన వెనుక ఉంటేనే విలువ ఉంటుందని అన్ని పార్టీలకు చెందిన నాయకులు బాహాటంగానే మాట్లాడుతున్న మాటలు కూడా ఇక్కడ వినిపిస్తున్న సందర్భాలు ఎన్నో ఉన్నాయి. ఈటల రాజేందర్ మళ్లీ హుజురాబాద్ వైపు చూస్తున్నాడని, రానున్న ఎన్నికలలో హుజురాబాద్ నుండే పోటీ చేస్తాడని, హుజురాబాద్ లో పర్యటనలు మొదలు పెట్టడంతో ఇతర పార్టీల నాయకుల గుండెల్లో గుబులు మొదలైనట్లు తెలుస్తోంది.

## ఘనంగా రేణుక ఎల్లమ్మ దేవాలయం వార్షికోత్సవ వేడుకలు



**తెలంగాణ సేన :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం కాచారంలో కొలువైన శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం వార్షికోత్సవ వేడుకలు, అన్నపూర్ణ అన్న సత్రం వార్షికోత్సవ వేడుకలు మంగళవారం ఆలయ వ్యవస్థాపక అధ్యక్షుడు, వాసవి ఉపాసకుడు డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు, ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, రుద్ర యాగం, శివపార్వతుల కళ్యాణం, రేణుక జమదగ్ని కళ్యాణం, సత్యనారాయణ వ్రతం , సామూహిక కుంకుమార్చన నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలతో పాటు మహా అన్నప్రసాదం అందజేశారు, ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్ , సెన్సార్ బోర్డు డైరెక్టర్ ఉపేందర్, వైశ్య నాయకురాలు, కటకం శ్రీనివాస్, ఉప్పల శ్రీధర్, రాజ్యలక్ష్మి, వివిధ పార్టీల నాయకులు ఎల్లమ్మ తల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు,ఈ సందర్భంగా వంగపల్లి అంజయ్య స్వామి మాట్లాడుతూ, భక్తుల ఇలవేల్పు శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం 28 వ వార్షికోత్సవం, అన్నపూర్ణ అన్న సత్రం 29 వ వార్షికోత్సవం సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందని, ఈ కార్యక్రమాలకు సహకరించిన ప్రతి ఒక్కరికి అమ్మ దయ ఉంటుందని, లోక కళ్యాణం కోసం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందని అన్నారు, ఈ కార్యక్రమంలో జూలూరి కుమార స్వామి,సినీ నిర్మాత సామా శ్రీధర్ కుటుంబ సభ్యులు, సహ నిర్మాత గౌరి శెట్టి శ్రీనివాస్ దంపతులు, చకిలం రమేష్ దంపతులు, బిజ్జాల విశ్వనాథం దంపతులు , కాశి యాత్ర గౌరీశెట్టి ఆంజనేయులు కుటుంబ సభ్యులు , ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత గజ్వేల్ వాస్తవ్యులు చందా శ్రీనివాస్ దంపతులు గజ్వేల్ ఆర్యవైశ్య నాయకులు నేతి శ్రీనివాస్ , కొమురవెల్లి శంకరయ్య గుప్త , గందె సంతోష్ మరియు పెద్ద ఎత్తున భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## గుండం జాతరకు మంత్రి సీతక్కకు ప్రత్యేక ఆహ్వాన పత్రిక అందజేసిన

బిట్ల శ్రీనివాస్



**కొత్తగూడ తెలంగాణ సేన :** ములుగు అసెంబ్లీ.. తేదీ 23 ఫిబ్రవరి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ములుగులో శ్రీ రాజరాజేశ్వర స్వామి గుండం శివాలయం మహాశివరాత్రి సందర్భంగా.. ఈనెల 24 నుండి 30వ తేదీ వరకు జరుగు ఆలయ వేడుకలకు ప్రత్యేకంగా ఆహ్వాన పత్రికను అందజేసిన బిట్ల శ్రీనివాస్ కొత్తగూడ మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ... సానుకూలంగా స్పందించిన మంత్రి డాక్టర్ సీతక్క.. తప్పకుండా మహాశివరాత్రి వేడుకలో పాల్గొంటారని హామీ ఇచ్చారు.ఇటీవల ఆలయ అభివృద్ధి మరియు నూతన రేకుల షెడ్డు నిర్మాణ పనుల కొరకు 20 లక్షల రూపాయలు అడగగానే ఇచ్చినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపినారు ఆలయ అభివృద్ధి కి సంబంధించిన పనులు మరమ్మత్తులు పూర్తి చేసి అట్టి వివరాలు మంత్రికి తెలియజేశారు ఈ కార్యక్రమంలో బిట్ల శ్రీనివాస్ తో పాటు గ్రామ కమిటీ నాయకులు వద్ది సోమయ్య పాల్గొన్నారు.

## కుమారన్న మరణం మాకు కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు



**ములుగు జిల్లా ప్రతినిధి తెలంగాణ సేన :** నల్లెల కుమారస్వామి గారి రెండవ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్ర పటం వద్ద నివాళు లర్పించిన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణా భివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డాక్టర్ దనసరి అనసూయ సీతక్క ఈ రోజు ములుగు జిల్లా కేంద్రములో క్రీ శే కాంగ్రెస్ పార్టీ మాజీ జిల్లా అధ్యక్షులు నల్లేల కుమారస్వామి వారి రెండవ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్ర పటం వద్ద నివాళులర్పించిన మంత్రి వర్యులు సీతక్క ఈ సందర్భంగా మాట్లాడుతూ కుమారాన్న మరణం ములుగు జిల్లా ప్రజలకు కాంగ్రెస్ పార్టీ కి తీరని లోటని సుదీర్ఘ కాలం ములుగు ప్రజలకు సర్పంచ్ గా ఎంపిపి గా జిల్లా అధ్యక్షులు గా సేవ చేశాడని అన్న అని అంటే నేను ఉన్నానని పేదల కోసం కొట్లడిన వ్యక్తి కుమరాన్న తెలంగాణ ఉద్యములో ములుగు జిల్లా సాధనలో ఆయన పాత్ర చాలా కీలకం అని మంత్రి సీతక్క అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బాణోత్ రవిచందర్ తో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మాతూర్ విద్యాలయ హై స్కూల్ వార్షికోత్సవం





**సికింద్రాబాద్, తెలంగాణ సేన న్యూస్ :** సికింద్రాబాద్ నామాల గుండు బి ఎన్ ఆర్ గార్డెన్స్ లో మాతూర్ విద్యాలయ హై స్కూల్ ప్రిన్సిపల్ ఆర్ రాజేశ్వరి ప్రసాద్ ఆధ్వర్యంలో 12వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహిఒచారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ సురభి వాణిదేవి డి వై ఎడ్యుకేషన్, ఆఫీసర్ చిరంజీవి ఒలంపిక్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ స్టేట్ ఎస్ గోపాల చారి కార్పొరేటర్ సామల హేమ కంది శైలజ పాల్గొని ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు నిర్వహించిన పలు సంస్కృత కార్యక్రమాలు ఆహుతులను విశేషంగా ఆకట్టుకున్నాయి ఈ కార్యక్రమానికి స్కూల్ యాజమాన్యం ఉపాధ్యాయులు విద్యార్థులు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన దంపతులను ఆశీర్వదించిన కాకిశ్వర్ ముదిరాజ్



**శంషాబాద్, తెలంగాణ సేన న్యూస్ :** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్ర చంద్ర మోహన్ తమ్ముడి (వివాహం) పద్మావతి ఫంక్షన్ హాల్ బహదూర్ గూడ ఎక్స్ రోడ్, శంషాబాద్ ఫంక్షన్ హాల్ లిముఖ్య అతిథులుగా విచ్చేసిన మహేశ్వరం మండలం కాంగ్రెస్ పార్టీ సీనియర్ కాకిశ్వర్ ముదిరాజ్ ,మహేశ్వరం మండలం కార్మిక శాఖ అధ్యక్షులు నడికుడ శివ ,మహేశ్వరం మండలం మాజీ ఎస్టీసీఎల్ అధ్యక్షులు రాజు నాయక్ వధూవరులను గోవర్ధన్ చరితని ఆశీర్వదించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ,మోహన్ రెడ్డి,అమీర్‌పేట్ గ్రామ మాజీ జెడ్పిహెచ్ఎస్ హైస్కూల్ చైర్మన్ గోల్కొండ శ్రీనివాస్ ,ఘోరండ్ల గ్రామ ఇంద్రమ్మ కమిటీ అధ్యక్షులు యాదయ్య, అమీర్‌పెట్ గ్రామ సోషల్ మీడియా అధ్యక్షులు ఎర్ర నవీన్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సాయిబాబా మందిరం వార్షికోత్సవాలు





**బన్సీలాల్ పేట్ తెలంగాణ సేన :** సికింద్రాబాద్ లోని బోయిగూడ బ్రిడ్జి పక్కన ఉన్న శ్రీ షిరిడి సాయిబాబా మందిరం 12వ వార్షికోత్సవాలు ఘనంగా జరిగాయి. ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు బొడ్డు మహేష్ ఆధ్వర్యంలో వేద పండితులు శ్రీ సాయిబాబా విగ్రహానికి అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు నిర్వహించి, పేదలకు అన్నదానం నిర్వహించారు. పలువురి ప్రముఖులు ఆలయానికి సంబంధించిన శ్రీ సాయిబాబా ఆశీస్సులు పొందారు. భక్తులు దాతలు అందిస్తున్న సహకారంతో ఆలయాన్ని అభివృద్ధి పరుస్తున్నామని అధ్యక్షుడు మహేష్ తెలిపారు. భక్తితో సహకరించి, ప్రోత్సాహం ఇస్తున్న దాతలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

# 'మిరాయ్' ది సూపర్ యోధ విడుదలపై ప్రకటన

గత ఏడాదిలో విడుదలైన 'హనుమాన్' సినిమాతో హీరో తేజ సజ్జా జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్నారు. ఇప్పుడు ఆయన తర్వాతి సినిమా 'మిరాయ్' పాన్ ఇండియా రేంజ్‌లో విడుదల కానుంది. ఈ మూవీ నుంచి విడుదలైన గ్లింప్స్, పోస్టర్స్ ప్రేక్షకులను మెప్పించాయి. దీంతో ఈ సినిమా విడుదల తేదీ కోసం ఎదురుచూస్తున్న ఫ్యాన్స్‌కు మేకర్స్ గుడ్‌న్యూస్ చెప్పారు. ఈ క్రమంలో మిరాయ్ విడుదల తేదీని వారు ప్రకటించారు. 'మిరాయ్' ది సూపర్ యోధ అనే ట్యాగ్‌లైన్‌తో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో తేజ సజ్జా యోధుడిగా కనిపించనున్నారు. కార్తిక్ ఘట్టమనేని ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ సంస్థ భారీ బడ్జెట్‌తో ఈ ప్రాజెక్ట్‌ను నిర్మిస్తోంది. తెలుగుతోపాటు, హిందీ, తమిళ, కన్నడ, మలయాళ, బెంగాలీ, మరాఠీ భాషల్లో 2025 ఆగస్టు 1న ఫార్మెట్‌లో ఈ మూవీని విడుదల చేస్తున్నట్లు మేకర్స్ ప్రకటించారు. రక్షా బంధన్, ఇండిపెండెన్స్ డేను టార్గెట్ చేస్తూ ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు వస్తుంది. ఇందులో రితిక నాయక్ హీరోయిన్‌గా నటిస్తుండగా.. మంచు మనోజ్ విలన్ పాత్ర పోషిస్తున్నారు. ఈ చిత్రం ఆధ్యాత్మిక అంశాలతో ముడిపడిన ఫాంటసీ యాక్షన్ థ్రిల్లర్‌గా ఉండనుంది. మిరాయ్ అనేది అశోకుని కాలంలో రహస్యమైన ఓ శాసనం అని గతంలో డైరెక్టర్ కార్తిక్ చెప్పారు. దీని గురించి సినిమా విడుదల తర్వాత పూర్తిగా అందరికీ అర్థమవుతుందని ఆయన పేర్కొన్నారు.మేన్షన్ హౌస్ మల్లేష్ మొదలెట్టేశాడు.శ్రీనాథ్ మాగంటి హీరోగా నటించిన 'మేన్షన్ హౌస్ మల్లేష్' మూవీ ఫస్ట్ సింగిల్ ను ప్రముఖ కథానాయకుడు అడివి శేష్ విడుదల చేశారు.

శ్రీనాథ్ మాగంటి, గాయత్రి రమణ, సాయి కామాక్షి భాస్కర్ల ప్రధాన పాత్రలు పోషించిన చిత్రం 'మేన్షన్ హౌస్ మల్లేష్'. బాల సతీశ్ దర్శకత్వంలో రాజేశ్ ఈ సినిమాను నిర్మించారు. సురేశ్ బొబ్బిలి సంగీతం అందించిన ఈ సినిమా నుండి ఫస్ట్ సింగిల్ విడుదలైంది. 'బంగారి బంగారి' అంటూ సాగే ఈ పాటను రామజోగయ్య శాస్త్రి రాయగా, హరిణి ఇవటూరి పాడారు. ఈ సాంగ్ లో లీడ్ పెయిర్ కెమిస్ట్రీ బ్యూటిఫుల్ గా ఉంటుందని మేకర్స్ చెప్పారు.

ఈ లిరికల్ వీడియోను హీరో అడివి శేష్ రిలీజ్ చేసి టీమ్ కు శుభాకాంక్షలు తెలిపారు.

# ఆకట్టుకుంటున్న ఆటిట్యూడ్ స్టార్ 'రెడ్డి మామ' సాంగ్




ఆటిట్యూడ్ స్టార్ చంద్రహాస్ నటిస్తున్న కొత్త సినిమా 'బరాబర్ ప్రేమిస్తా'. ఈ చిత్రానికి సంపత్ రుద్ర దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమాను కాకర్ల సత్యనారాయణ సమర్పణలో సిసి క్రియేషన్స్, ఎవిఆర్ మూవీ వండర్స్ బ్యానర్లపై గెడా చందు, గాయత్రి చిన్ని, ఎవిఆర్ నిర్మిస్తున్నారు. మిస్ ఇండియా ఫైనలిస్ట్ మేఘనా ముఖర్జీ హీరోయిన్ గా నటిస్తోంది. అర్జున్ మహీ ("ఇష్టంగా" ఫేమ్) ప్రతినాయకుడిగా నటిస్తున్నారు. ఇది వరకు రిలీజ్ చేసిన పోస్టర్లు, టీజర్ ఇలా అన్నీ కూడా ఆడియెన్స్‌లో అంచనాల్ని పెంచేశాయి. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన ఓ మాస్ బీట్ సాంగ్‌ను ప్రముఖ నిర్మాత దిల్ రాజు రిలీజ్ చేశారు. 'రెడ్డి మామ' అంటూ హుషారుగా సాగే ఈ పాటను సురేష్ గంగుల రచించారు. నకాష్ అజీజ్, సాహితి చాగంటి ఆలపించగా.. ఆర్ఆర్ ధృవణ్ మంచి ఊపున్న బీట్‌ను అందించారు. ఇన్ స్టంట్ చార్ట్ బస్టర్‌గా ఈ పాట ఉందని దిల్ రాజు మెచ్చుకున్నారు. చిత్రయూనిట్‌కు ఆయన ఆల్ ది బెస్ట్ తెలిపారు. త్వరలోనే రిలీజ్ కాబోతోన్న ఈ చిత్రానికి వైఆర్ శేఖర్ కెమెరామెన్‌గా, బొంతల నాగేశ్వర్ రెడ్డి .

# ఓటీటీ కన్నా ముందే.. ఇదేం ట్విస్ట్ చినరాజు



'సంక్రాంతికి వస్తున్నాం'తో ఈ ఏడాది సంక్రాంతికి భారీ విజయం అందుకున్నారు అగ్ర కథానాయకుడు వెంకటేశ్ (ఆయన హీరోగా అనిల్ రావిపూడి దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రం ఓటీటీలోకి ఎప్పుడు వస్తుందా అని సినీ ప్రియులంతా ఎదురుచూస్తున్నారు. ఈ నేపథ్యంలో జీ తెలుగు నేడు ఆసక్తికర ప్రకటన చేసింది. మార్చి 1న సాయంత్రం ఆరు గంటలకు టెలివిజన్ ప్రీమియర్‌గా ఈ సినిమా ప్రసారం కానుందని తెలిపింది. సాధారణంగా ఏదైనా సినిమా థియేటర్లలో విడుదలయ్యాక కొన్ని వారాలకు ఓటీటీలోకి అడుగుపెడుతుంది. ఈక్రమంలోనే 'సంక్రాంతికి వస్తున్నాం' కూడా అదే ట్రెండ్‌ను ఫాలో అవుతుందని సినీప్రియులు భావించారు. జీ తెలుగు నుంచి ఈ సినిమా గురించి ప్రకటన వచ్చినప్పటికీ దానికి ఇంకా సమయం ఉంటుందని.. ముందు ఓటీటీలోనే వస్తుందని అందరూ అనుకున్నారు. అయితే సినీప్రియుల అంచనాలను తారుమారు చేస్తూ తాజాగా టెలివిజన్ ప్రీమియర్‌కు సంబంధించిన ప్రకటన వెలువడటంపై అందరూ ఆశ్చర్యం వ్యక్తంచేస్తున్నారు. 'సంక్రాంతికి వస్తున్నాం' కొత్త ట్రెండ్‌కు శ్రీకారం చుట్టిందని మాట్లాడుకుంటున్నారు. లఅమెరికాలో పెద్ద వ్యాపారవేత్తగా వెలుగొందుతున్న తెలుగువాడు సత్య ఆకెళ్ల (అవసరాల శ్రీనివాస్). అతనితో సొంత రాష్ట్రంలో ఓ నాలుగైదు కంపెనీలు పెట్టించి.. ప్రజల మన్ననలు పొందాలన్న ఆలోచనతో తెలంగాణ సీఎం కేశవ (నరేశ్) అతనిని హైదరాబాద్‌కు తీసుకొస్తారు. అతని సెక్యూరిటీ బాధ్యతల్ని సీఎం మీనాక్షి (మీనాక్షి చౌదరి)కి అప్పజెబుతాడు. అయితే సత్య భాగ్యనగరానికి రాగానే పాండే గ్యాంగ్ అతన్ని కిడ్నాప్ చేస్తుంది. అయితే ఈ విషయం బయటకు పొక్కితే ప్రభుత్వం పడిపోతుందన్న భయంతో సీఎం కేశవ.. ఓ రహస్య ఆపరేషన్ చేపట్టాలని నిర్ణయించుకుంటాడు. ఇందుకోసం మాజీ పోలీస్ అధికారి, ఎన్‌కౌంటర్ స్పెషలిస్ట్ యాదగిరి దామోదర రాజు అలియాస్ చిన్నరాజు (వెంకటేశ్)ను రంగంలోకి దించాలని భావిస్తారు. దీంతో ఈ ఆపరేషన్ కోసం రాజును ఒప్పించే బాధ్యతను అతని మాజీ ప్రేయసి మీనాక్షి తీసుకుంటుంది. మరి ఆ తర్వాత ఏమైంది? పోలీస్ వ్యవస్థపై కోపంతో ఉద్యోగాన్ని వదిలేసిన రాజును ఈ ఆపరేషన్ కోసం మీనాక్షి ఎలా ఒప్పించింది? తన భర్త ప్రేమ విషయం తెలిసి ఆ ఆపరేషన్‌కు పంపించడానికి భాగ్యం (ఐశ్వర్య రాజేశ్) ఎలా ఒప్పుకొంది? వీళ్లు ముగ్గురు కలిసి చేసిన ఆపరేషన్‌లో ఎదురైన సవాళ్లేంటి? అన్నది మిగిలిన కథ.

# ఊర్వశి రౌతేలాను మిస్ చేయడంతో ఫ్యాన్స్ ఫైరయ్యారు





సంక్రాంతి హిట్ బొమ్మ డాకు మహారాజ్ మరికొద్ది గంటల్లో ఓటీటీలోకి రానుంది. నందమూరి బాలకృష్ణ హీరోగా నటించిన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద రూ. 150 కోట్లకు పైగా రాబట్టింది. థియేటర్‌లో అదరగొట్టిన ఈ చిత్రం శుక్రవారం (ఫిబ్రవరి 21న) ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ నెట్‌ఫ్లిక్స్‌లో రిలీజ్ కానుంది. అయితే ఇటీవల ఓటీటీ రిలీజ్ డేట్ పోస్టర్‌లో దీంతో మరో పోస్ట్‌లో ఊర్వశి రౌతేలా సహా డాకు మహారాజ్ మూవీలో నటించిన ప్రధాన పాత్రలు అందరూ ఉండేలా జాగ్రత్త తీసుకున్నారు.

ఊర్వశికి అన్యాయం?

ఊర్వశి రౌతేలా ఈ మూవీలో కేవలం ఐటం సాంగ్‌లో ఆడిపాడటమే కాకుండా ఓ కీలక పాత్రలోనూ నటించింది. ప్రతి ప్రమోషనల్ ఈవెంట్‌కూ హాజరైంది. సినిమా కోసం ఎంతో కష్టపడ్డ ఆమెకు మరోసారి భంగపాటు ఎదురుకానుందట! ఆమె నటించిన సీన్లు ఓటీటీలో కనిపించవంటూ ప్రచారం జరుగుతోంది. ఊర్వశి నటించిన సన్నివేశాలను నెట్‌ఫ్లిక్స్ నిర్దాక్షిణ్యంగా తొలగిస్తోందని రూమర్లు వ్యాపిస్తున్నాయి. ఈ ప్రచారంపై అభిమానులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సినిమా కోసం ఎంతో కష్టపడిందని, ప్రతి ప్రమోషన్‌కు హాజరైందని, అలాంటి తనకు ఎందుకింత అన్యాయం చేస్తున్నారని ప్రశ్నిస్తున్నారు.

డాకు మహారాజ్

అయితే ఆ ?ప్రచారంలో ఏమాత్రం నిజం లేదని తెలుస్తోంది. థియేటర్‌లో ఉన్న ఫుటేజ్ మొత్తాన్ని యథాతథంగా ఓటీటీలోనూ విడుదల చేస్తున్నారట. అంటే ఊర్వశితో బాలయ్య నటించిన సన్నివేశాలు, డ్యాన్స్ స్టెప్పులు ఓటీటీలోనూ చూడొచ్చన్నమాట! డాకు మహారాజ్ సినిమా విషయానికి వస్తే.. బాబీ డైరెక్ట్ చేసిన ఈ చిత్రంలో ప్రగ్యా జైస్వాల్, శ్రద్ధా శ్రీనాథ్, బాబీ డియోల్ ప్రధాన పాత్రలు పోషించారు. తమన్ సంగీతం అందించాడు.


# 'మిరాయ్' ది సూపర్ యోధ విడుదలపై ప్రకటన

గత ఏడాదిలో విడుదలైన 'హనుమాన్' సినిమాతో హీరో తేజ సజ్జా జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్నారు. ఇప్పుడు ఆయన తర్వాతి సినిమా 'మిరాయ్' పాన్ ఇండియా రేంజ్‌లో విడుదల కానుంది. ఈ మూవీ నుంచి విడుదలైన గ్లింప్స్, పోస్టర్స్ ప్రేక్షకులను మెప్పించాయి. దీంతో ఈ సినిమా విడుదల తేదీ కోసం ఎదురుచూస్తున్న ఫ్యాన్స్‌కు మేకర్స్ గుడ్‌న్యూస్ చెప్పారు. ఈ క్రమంలో మిరాయ్ విడుదల తేదీని వారు ప్రకటించారు. 'మిరాయ్' ది సూపర్ యోధ అనే ట్యాగ్‌లైన్‌తో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో తేజ సజ్జా యోధుడిగా కనిపించనున్నారు. కార్తిక్ ఘట్టమనేని ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ సంస్థ భారీ బడ్జెట్‌తో ఈ ప్రాజెక్ట్‌ను నిర్మిస్తోంది. తెలుగుతోపాటు, హిందీ, తమిళ,











కన్నడ, మలయాళ, బెంగాలీ, మరాఠీ భాషల్లో 2025 ఆగస్టు 1న ఫార్మెట్‌లో ఈ మూవీని విడుదల చేస్తున్నట్లు మేకర్స్ ప్రకటించారు. రక్షా బంధన్, ఇండిపెండెన్స్ డేను టార్గెట్ చేస్తూ ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు వస్తుంది. ఇందులో రితిక నాయక్ హీరోయిన్‌గా నటిస్తుండగా.. మంచు మనోజ్ విలన్ పాత్ర పోషిస్తున్నారు. ఈ చిత్రం ఆధ్యాత్మిక అంశాలతో ముడిపడిన ఫాంటసీ యాక్షన్ థ్రిల్లర్‌గా ఉండనుంది. మిరాయ్ అనేది అశోకుని కాలంలో రహస్యమైన ఓ శాసనం అని గతంలో డైరెక్టర్ కార్తిక్ చెప్పారు. దీని గురించి సినిమా విడుదల తర్వాత పూర్తిగా అందరికీ అర్థమవుతుందని ఆయన పేర్కొన్నారు.



# రష్మిక ఈ విషయం మాకు తెలీదే.. నీది హైదరాబాదా..

పుష్ప సినిమాతో నేషనల్ క్రష్ మార్క్ తెచ్చుకుంది కన్నడ బ్యూటీ రష్మిక మందన్న. 'పుష్ప–2'తో పాన్ ఇండియా క్రేజ్‌ను దాటుకుపోయింది. ఇప్పుడు సౌత్‌తోపాటు నార్త్‌లోనూ హవా కొనసాగిస్తోంది. శుక్రవారం విడుదలైన 'ఛావా'తో మరో విజయాన్ని తన ఖాతాలో వేసుకున్నారు. ఈ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా ఇటీవల ముంబయిలో జరిగిన ఓ ఈవెంట్‌లో ఆమె చేసిన వ్యాఖ్యలు వైరల్ అవుతున్నాయి. ఆ వ్యాఖ్యలకు కన్నడిగులు రష్మికపై మండిపడుతున్నారు."నేను హైదరాబాద్ నుంచి వచ్చాను. ఇక్కడి ప్రేక్షకులు నాపై చూపిస్తోన్న ప్రేమాభిమానాలు చూస్తుంటే ఎంతో సంతోషంగా ఉంది" అని ఆమె అనడం ప్రస్తుతం చర్చనీయాంశమైంది. ప్రస్తుతం కర్ణాటకలో దీనిపై చర్చ నడుస్తోంది.. ఆమె వ్యాఖ్యలను పలువురు కన్నడ వాసులు తప్పుపడుతున్నారు. ఆమెపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ సోషల్‌మీడియాలో పోస్టులు పెడుతున్నారు. 'విరాజ్‌పేట్ రష్మిక సొంతూరు. హైదరాబాద్‌కు ఎప్పుడు వచ్చింది? ఈ విషయం మాకు తెలియలేదు..!', 'వేరే ప్రాంతాలకు వెళ్లినప్పుడు సొంతూరు గురించి చెప్పడానికి వచ్చిన సమస్య ఏమిటి?' అంటూ పలువురు ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు. గతంలో కన్నడిగులు ఆమెపై మండిపడ్డ సందర్భాలున్నాయి. కర్ణాటక, కొడగు జిల్లా విరాజ్‌పేటకు చెందిన రష్మిక 'కిరిక్ పార్టీ'తో హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చారు రష్మిక. 'ఛలో'తో టాలీవుడ్‌కి పరిచయమైయ్యారు. ఇక్కడ వరుస విజయాలు అందుకున్న ఆమె స్టార్ హీరోయిన్‌గా జాబితాలో చేరిపోయింది. ఇప్పుడు అగ్ర హీరోల సరసన నటిస్తోంది. అంతే కాదు హిందీ పరిశ్రమలోనూ అవకాశాలు అందుకుంటోంది.

Editor, printed and owned by Bommarboyina Venkanna, Associate Editor K Rajendra Prasad "office: Amber Nagar, Parshigutta, Secundrabad, Cell.no: 099592 36324, 9912824332